

నేడు, రేపు అమరావతిలో కలెక్టర్ల కాన్ఫరెన్స్

హాజరుకానున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

ఈ నెల 17, 18 తేదీల్లో అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరగబోయే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హాజరుకానున్నారు. రెండు రోజుల పాటు సుదీర్ఘంగా జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో జిల్లాల వారీగా అభివృద్ధి, సంక్షేమం, ప్రజాభిప్రాయం, రెవెన్యూ, రెవెన్యూ ఎర్నింగ్ డిపార్ట్మెంట్స్, స్కిల్ అండ్ ఎంప్లాయ్‌మెంట్, వెల్ఫేర్ ప్రోగ్రామ్స్ అండ్ ఎంపవర్మెంట్, పిజిఆర్ఎస్, సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్, భూ పరిపాలన, ఈ ఆఫీస్, పెట్టుబడుల ప్రతిపాదనలు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, స్వర్ణాంధ్ర ఏ 2047 పది సూత్రాలు, లా అండ్ ఆర్డర్ అంశాలపై విపులంగా సమీక్షించనున్నారు.

సహకార ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టరేట్ వద్ద ఉద్యోగుల ధర్నా
- సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం : జిల్లా సహకార సంఘాల యూనియన్ గౌరవాధ్యక్షులు కె.రాజా రామ్మోహన్ రాయ్
- గత ప్రభుత్వ విధానాలనే కూటమి ప్రభుత్వం కొనసాగింపు : యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణశాస్త్రి


ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు రాజా రామ్మోహన్ రాయ్

ప్రజాశక్తి - భీమవరం

తమ దీర్ఘకాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎపి వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు డిమాండ్ చేశారు. 2019 నూతన సవరణ చేయకుండా గత ప్రభుత్వం లాగానే కూటమి ప్రభుత్వం కూడా ఉద్యోగుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తోందని విమర్శించారు. సహకార ఉద్యోగుల పట్ల ప్రభుత్వ చిన్న చూపు చూడడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమవరం కలెక్టర్ వద్ద రాష్ట్ర జెఎసి పిలుపులో భాగంగా వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. జిల్లాలోని అన్ని సహకార సంఘాల నుంచి ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. జిఒ 36 అమలు చేయాలని, 19 24 వేతన సవరణ చేసి, అమలు చేయాలని డిసిసిబిలో 25 శాతం ఉద్యోగుల నియామకాలు వెంటనే చేయాలని, సహకార సంఘాలకు చెల్లించాల్సిన డివిడెండ్ వడ్డీలను వెంటనే చెల్లించాలని, కంప్యూటర్ పేరుతో విపరీతమైన పని ఒత్తిడిని తగ్గించాలని ఉద్యోగులు చేసిన నినాదాలతో కలెక్టరేట్ హోరెత్తింది. ఈ సందర్భంగా జిల్లా సహకార సంఘం అధికారి మురళీకృష్ణకు యూనియన్ నేతలు, ఉద్యోగులు వినతిపత్రాలు అందజేశారు. అనంతరం యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, సిఐటియు రాష్ట్ర నాయకులు కె.రాజా రామ్మోహన్‌రాయ్, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణశాస్త్రి, కోశాధికారి ఇ.పెద్దిరాజు, జిల్లా కన్వీనర్ పి.నరసింహరాజు మాట్లాడారు. సహకార సంఘం ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మంత్రులు, కమిషనర్‌ను ఎన్నిసార్లు కలిసినా సమస్యలు వినడమే తప్ప పరిష్కరించడం లేదని విమర్శించారు. డిసిసిబిలో 25 శాతం కోటాను జిల్లాలో అమలు చేయకపోవడం, తప్పుడు ధ్రువపత్రాలు ఇవ్వరాని పేరుతో ఆలస్యం చేయడం తగదన్నారు. ధాన్యం కొనుగోలు పేరుతో ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సమస్యల పరిష్కారానికి ముందుకు రాకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు సిద్ధం కావాలని నేతలు పిలుపునిచ్చారు. సహకార సంఘాల ఉద్యోగుల జెఎసి నాయకులు నందమూరి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఈ నెల 22న డిసిసిబి వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలన్నారు. జిఒ 36ను అమలు చేయకుండా వేతన సవరణ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి టి.గంగరాజు మాట్లాడుతూ 2011లో ఉద్యోగులు చేసిన పోరాట ఫలితంగానే వేతన సవరణ జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 రోజుల సమ్మె ద్వారానే అనేక హక్కులు సాధించుకున్నామని, ఆ హక్కులు నిలబెట్టేందుకు ఉద్యోగులు పోరాటానికి సిద్ధం కావాలని విజ్ఞప్తి చేశారు. సొసైటీలో స్వయం ప్రతిపత్తిని రాష్ట్ర ప్రభుత్వ విధానాలు దెబ్బతీస్తున్నాయని, ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కోసం రాష్ట్ర వ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున పోరాటాలని కోరారు. శ్రీనివాస్, సత్యనారాయణ, కృష్ణంరాజు, రామకృష్ణ, జి.శ్రీనివాస్ మాట్లాడారు. దీనిపై స్పందించిన మురళీకృష్ణ మాట్లాడుతూ సమస్యలను పైఅధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. దీంతో ఉద్యోగులు ధర్నా విరమించారు.


జిల్లా సహకార సంఘం అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు, సంఘం నేతలు


మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

ప్రభుత్వ విధానాలపై పెద్ద ఎత్తున పోరాటం

కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్‌ల అమలు

కార్మికుల హక్కుల రక్షణకు పోరాటాలే మార్గం

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమా మహేశ్వరరావు

ప్రజాశక్తి - భీమవరం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రాబోయే రోజుల్లో పెద్దఎత్తున పోరాటాలు చేయాలని, దీనికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులు సన్నద్ధం కావాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. 11 ఏళ్ల మోడీ పాలనంతా దాచుకో.. దోచుకో అన్నట్లుగానే సాగిందని విమర్శించారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే లేబర్ కోడ్‌లు అమలు చేస్తున్నారని, వీటిని వ్యతిరేకించకుండా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ మోడీకి దాసోహమయ్యారని విమర్శించారు. స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో సిఐటియు అఖిల భారత మహాసభ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విధానాలు-ఉద్యోగ కార్మికులపై ప్రభావం అంశంపై సిఐటియు జిల్లా అధ్యక్షులు కర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం సెమినార్ నిర్వహించారు. ముఖ్యవక్త విచ్చేసిన ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలు ఉద్యోగ కార్మికులకు ఉరితాళ్లుగా మారాయని విమర్శించారు. 2014 నుంచి మోడీ అధికారంలో ఉన్నారని అయితే రెండు కోట్ల ఉద్యోగాలు, రైతుల సుస్థిర అభివృద్ధి, మేక్ ఇన్ ఇండియా , విదేశాల నుంచి నల్ల డబ్బు తీసుకొచ్చి ప్రతి కుటుంబానికీ రూ.15 లక్షలు ఇస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 10 ఏళ్లలో 10 కోట్ల మంది నిరుద్యోగులు పెరిగారన్నారు. ఉత్తరప్రదేశ్‌లో స్వీపర్ పోస్ట్‌కు లక్షలాది మంది పోటీ పడడమే దీనికి నిదర్శనమన్నారు. దేశం అప్పుల సుడిగుండంలోకి వెళ్తోందన్నారు. పరిశ్రమల్లో తీసుకొచ్చిన విధానాలతో దేశంలోని 72 శాతం పరిశ్రమలు చట్ట పరిధిలో లేవన్నారు. కార్మికులకు రక్షణ కూడా కరువైన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉద్యోగులు కార్మికులు తమ సంఘాల ద్వారా ప్రభుత్వాన్ని ప్రశ్నించే అవకాశాన్ని కూడా కోల్పోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. పని గంటల పెంపు విధానంపై అసెంబ్లీలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ బిల్లు పెట్టడం ఎవరి ప్రయోజనం కోసమో ఆలోచించాలన్నారు. 2014లో గుజరాత్‌లో చిన్న వ్యాపారం చేసుకుని బతికే అదానీ ప్రపంచ కుబేరుల్లో మూడో స్థానంలో ఉండడం పరిశీలిస్తే కార్పొరేట్ల కోసమే పని గంటల్లో పెంపు అనేది గమనించాలన్నారు. కార్మికుల హక్కుల రక్షణకు పోరాటాలే మార్గమని, సిఐటియు అఖిల భారత మహాసభలో వీటిపై ప్రధానంగా చర్చిస్తారని చెప్పారు. మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సెమినార్‌కు సిఐటియు జిల్లా కోశాధికారి పివి.ప్రతాప్ ఆహ్వానం పలుకగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు వందన సమర్పణ చేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గాతల జేమ్స్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సిహెచ్.లక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి డి.కళ్యాణి, యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.పట్టాభిరామయ్య, సిఐటియు జిల్లా నాయకులు ఎం.ఆంజనేయులు, వైకుంఠరావు, ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు, మహిళలు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పట్టని ప్రభుత్వం

యు.పాండురంగారావు, ఎన్‌జిజిఒ జిల్లా అధ్యక్షులు



ని వి ఎ న్ లో ఉద్యోగులకు హెల్త్ కార్డు, పెన్షన్ లేదు. హెల్త్ కార్డు లేకపోవడం వల్ల అనేకమంది అనారోగ్యాలకు గురై మరణిస్తున్నారు. ఉద్యోగులు, కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలి. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పిన పాలకులు పట్టించుకోలేదు. గత ప్రభుత్వం పిఆర్‌సి కమిషన్ వేసింది. కొత్త ప్రభుత్వంలో అది రద్దయింది. ఇప్పటి వరకూ అలాంటి ప్రయత్నం కూడా చేయకపోవడం బాధాకరం.

లేబర్ కోడ్‌ల అమలు చీకటి రోజు

కె.రాజారామ్మోహన్‌రాయ్, సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు



ఎ ని మి ౦ ది గంటల పని విధానాన్ని బ్రిటీష్ కాలంలోనే సాధించుకున్నాం. అప్పటి నుంచి అది అమలవుతోంది. మోడీ వచ్చిన తర్వాత పని గంటలు పెంచడమే కాకుండా అసలు కార్మిక చట్టాలు లేకుండా చేస్తున్నారు. నవంబర్ 21వ తేదీన లేబర్ కోడ్‌ల అమలు రోజు 50 కోట్ల కార్మిక వర్గానికి చీకటి రోజు. ఉద్యోగులు, కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తున్న పాలకులపై పోరాటం తప్ప మరో మార్గం లేదు. ఈ విధానాలన్నీ విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభలో చర్చిస్తాం. ఫిబ్రవరిలో దేశవ్యాప్త ఉద్యమాన్ని రూపొందిస్తాం.

ఐక్యత ప్రతిబంబించేలా అఖిల భారత మహాసభ

బి. వాసుదేవరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి



విశాఖపట్నంలో సిఐటియు అఖిల భారత మహాసభ ఉద్యోగ, కార్మిక, కర్షకుల ఐక్యతకు ప్ర తి బిం బం గా జరగబోతుంది. రెండు లక్షల మందితో భారీ బహిరంగ సభ జరుగుతుంది. జిల్లాలోని ఉద్యోగ కార్మికులంతా పెద్ద ఎత్తున కదిలి రావాలి. లేబర్‌కోడ్‌లను పూర్తిగా వ్యతిరేకించాలి. భవిష్యత్తులో వీటిపై పోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. అఖిలభారత మహాసభలో దీనిపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించనున్నారు.

విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలి

మెడికల్ కళాశాలల నిర్వహణ, నిర్మాణం ప్రభుత్వమే చేపట్టాలి : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం

ప్రజాశక్తి - భీమవరం

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం డిమాండ్ చేశారు. స్థానిక మెంటేవారితోటలోని సుందరయ్య భవనంలో సిపిఎం విస్తృత సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వాసుదేవరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ జిల్లాలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రయివేటీకరణ చేసే విధంగా అడుగులు వేస్తోందన్నారు. ఇది రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడవడమే అన్నారు. ఎంతోమంది ప్రాణ త్యాగాలతో సాధించుకున్న తెలుగు జాతి హక్కు విశాఖ ఉక్కును కాపాడుకోవాలన్నారు. కర్మాగారంలో ఉద్యోగుల తొలగింపును ఆపాలన్నారు. ప్రయివేటీకరణ చేయకుండా సెయిల్‌లో విలీనం చేస్తే అది రాష్ట్ర, దేశ అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణను తక్షణం విరమించుకోవాలన్నారు. మెడికల్ కళాశాలల నిర్మాణం, నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలన్నారు. పిపిపి పద్ధతిని వెంటనే రద్దు చేయాలని కోరారు. మద్దతు ధర ప్రకటించి ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. జిల్లాలోని ఇళ్లు, ఇళ్ల స్థలాల సమస్యను, శ్మశానాల సమస్యను పరిష్కరించాలన్నారు. సమస్యలన్నింటిపై చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. సిపిఎం రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందన్నారు. బిజెపి ప్రభుత్వం మార్పే చర్యలు చేపడుతోందన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న అన్ని హక్కులనూ లేబర్ కోడ్‌లు తీసుకొచ్చి రద్దు చేసిందన్నారు. జిల్లా కార్యదర్శి జెఎన్‌వి.గోపాలన్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయన్నారు. వెంటనే రోడ్లు మరమ్మతులు చేపట్టి నూతనంగా రోడ్లు నిర్మించాలన్నారు. టిడ్కో గృహాల వద్ద తాగునీరు, డ్రెయినేజీ, విద్యుత్, రోడ్డు మార్గం వంటి సదుపాయాల్లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రజలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కౌరు పెద్దిరాజు, కర్రి నాగేశ్వరరావు, పివి.ప్రతాప్, సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు జుత్తిగ నరసింహమూర్తి, కె.రాజా రామ్మోహన్ రాయ్, జిల్లా కమిటీ సభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, కన్వీనర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బలరాం

టిడ్కో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. స్థానిక కలెక్టరేట్లో మంగళవారం భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, తణుకు పరిధిలోని టిడ్కో ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై మున్సిపల్ కమిషనర్లతో కలెక్టర్ నాగరాణి, జెసి టి.రాహుల్‌కుమార్ రెడ్డితో కలిసి సమీక్షించారు. జిల్లాలో ఫేజ్-1, ఫేజ్-2 కింద 21,424 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకూ 8,832 ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించడం జరిగిందన్నారు. భీమవరంలో 8,352 ఇళ్లకు గాను 1,984 మంది లబ్ధిదారులకు, తాడేపల్లిగూడెంలో 5,376 ఇళ్లకు గాను 4,256 మంది, పాలకొల్లులో 6,784 ఇళ్లకు గాను 2,592 మంది, తణుకులో 912 మంది లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాల్సి ఉందన్నారు. జిల్లాలో మెత్తం 11,952 మంది లబ్ధిదారులకు ఇళ్లు అప్పగించాల్సి ఉందన్నారు. 640 ఇళ్ల మంజూరును రద్దు చేయడం జరిగిందని తెలిపారు టిడ్కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్లు కె.రామచంద్రారెడ్డి, ఎం.ఏసుబాబు, టి.రామ్‌కుమార్, బి.విజయసారథి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ నాగరాణి

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి


ఆచంటలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నేతలు

ప్రజాశక్తి - ఆచంట

కార్మికులను నయా బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ పిలుపునిచ్చారు. ఈనెల 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరగనున్న సిఐటియు అఖిలభారత మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం అఖిల భారత మహాసభల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజలకు వ్యతిరేకంగా చేపడుతున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలను చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటుపరం చేస్తుందని, ఈ విధానాలకు వ్యతిరేకంగా విశాఖపట్నంలో జరిగే అఖిలభారత మహాసభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బండి రంగారావు, అంగన్వాడీ జిల్లా నేత వైట్ల ఉషారాణి, వెంకటలక్ష్మి, నాగమణి, ఝాన్సీ పాల్గొన్నారు.

తణుకు : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌పై ఉద్యమాలకు కార్మికులు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ అన్నారు. మంగళవారం సిఐటియు మహాసభల సందర్భంగా డిఒసి పరిశ్రమ వద్ద ఎం.హర్షవర్ధన్, పైడిపర్రులో అంగన్వాడీ ప్రాజెక్టు కార్యదర్శి ఎం.మధుశీల, ఎస్‌డబ్ల్యుయుసి గొడౌన్స్ మేస్త్రి శీలబోయిన శ్రీనివాస్, హెచ్‌పి గ్యాస్, ఎస్ఆర్ఎంటిల వద్ద కర్రి ముత్యాలరావులు జెండాలు ఆవిష్కరించారు. లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ రంగం ప్రయివేటీకరణ ఆపాలని, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్, మండల కన్వీనర్ గుబ్బల గోపిలు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు అన్యాయం చేసి, కార్పొరేట్లకు అనుకూలంగా ఉండటం సిగ్గుచేటన్నారు. జనవరి 4న విశాఖపట్నంలో జరిగే బహిరంగ సభకు కార్మికులు తరలి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిఒసి యూనియన్ కార్యదర్శి వి.వెంకటేశ్వరరావు, బ్రహ్మాజీ, త్రిమూర్తులు, మోహన్, పద్మారావు, చిటికిన నాగబాబు, రామకృష్ణ, గార రంగారావు పాల్గొన్నారు.


పెనుమంట్రలో..

సిఐటియు జాతీయ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ పలుచోట్ల పోస్టర్ల ఆవిష్కరణ



తణుకులో..

పెనుమంట్ర: 18వ అఖిలభారత సిఐటియు మహాసభను జయప్రదం చేయాలని, జనవరి నాలుగో తారీఖున జరిగే ప్రదర్శన బహిరంగ సభను విజయవంతం చేయాలని మండలంలోని సిఐటియు నాయకులు కోరారు. మంగళవారం మండలంలోని మాముడూరు గ్రామంలో సిఐటియు ఆధ్వర్యాన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నేతల చిత్తరంజన్, సాయి రత్నం, లక్ష్మీకుమారి, నాగమణి, రమణ, శ్రీదేవి పాల్గొన్నారు.

ఇంటి వద్దకే ఉచిత గ్యాస్

జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

వినియోగదారులకు ఇంటి వద్దకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ డెలివరీ చేయాలని, గ్యాస్ ధర కంటే ఒక్క రూపాయి ఎక్కువ ఛార్జీ వసూలు చేసినా చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. కలెక్టరేట్లో మంగళవారం దీపం పథకం కింద లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ, అమలు తీరుపై పౌర సరఫరాల అధికారులు, గ్యాస్ డీలర్లతో జెసి సమీక్షించారు. సిలిండర్ రేటు కన్నా అదనంగా ఎటువంటి ఛార్జీలు వసూలు చేస్తే సంబంధిత గ్యాస్ ఏజెన్సీల లైసెన్సులు రద్దు చేస్తామన్నారు. దీపం పథకం-2 సబ్సిడీ సొమ్ము ఆలస్యం కాకుండా అకౌంట్లో జమ చేయాలన్నారు. ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా గ్యాస్ సిలిండర్ డెలివరీ బాయ్స్ ప్రవర్తన, గ్యాస్ ధర కంటే ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారని లబ్ధిదారుల ఫిర్యాదులపై చర్చించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి ఎన్.సరోజ, ఎఎస్ఒ ఎం.రవిశంకర్, సివిల్ సప్లయీస్ డిటిలు, జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెసి రాహుల్ కుమార్ రెడ్డి

అంతరాష్ట్ర సైబర్ ముఠా అరెస్టు

ప్రజాశక్తి - నరసాపురం

మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్‌ను ఎసిబి అధికారులమని చెప్పి బెదిరించి రూ.2 లక్షలు దోచేసిన అంతరాష్ట్ర సైబర్ నేరగాళ్లను అరెస్టు చేసినట్లు నరసాపురం డిఎస్‌పి శ్రీవేద తెలిపారు. మంగళవారం ఆమె మీడియాకు వివరాలు వెల్లడించారు. గత నెల 12వ తేదీన మొగల్తూరు సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న సబ్బితి శ్రీనివాస్ గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి తాము విజయవాడ హెడ్ ఆఫీస్ నుంచి మాట్లాడుతున్నామని బెదిరించారు. దీంతో భయపడిన శ్రీనివాస్ విడతల వారీగా రూ.2 లక్షలు ఫోన్ పే ద్వారా పంపారు. అనంతరం అనుమానం వచ్చి మొగల్తూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్‌పి ఆదేశాలు మేరకు డిఎస్‌పి జి.శ్రీవేద ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. బ్యాంకు లావాదేవీలు, సాంకేతిక ఆధారాలతో అనంతపురం జిల్లాకు చెందిన నూతేటి జయకృష్ణ, వడ్డే రామాంజనేయులు, కర్ణాటకకు చెందిన రామాంజనేయులు, వనిత, పి.తరుణ్‌ను మంగళవారం విజయవాడలో అరెస్టు చేశామని తెలిపారు. నిందితుల నుంచి రూ.85 వేల నగదు, నాలుగు స్మార్ట్ ఫోన్లు, 5 కీ పాడ్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులు తమ బ్యాంకు ఖాతాలను సైబర్ నేరగాళ్లకు మనీ మ్యూల్ అకౌంట్లకు ఇచ్చి, కమిషన్ పద్ధతిలో మోసాలకు సహకరించిన్నట్లు విచారణలో తేలిందన్నారు. కేసును ఛేదించడంలో చురుగ్గా వ్యవహరించిన నరసాపురం రూరల్ సిఐ జి.దుర్గాప్రసాద్, మొగల్తూరు ఎస్ఐ జి.వాసు, మహిళ ఎస్ఐ వై.నాగలక్ష్మి సిబ్బందిని అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రీవేద

బాలోత్సవంలో ఆదిత్య విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఈనెల 12, 13 తేదీల్లో స్థానిక ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన మూడవ బాలోత్సవం కార్యక్రమంలో తమ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచారని, అలాగే అకడమిక్ కల్చరల్ ఈవెంట్లో అనేక బహుమతులు గెలుచుకున్నారని ఆదిత్య స్కూల్ ప్రిన్సిపల్ టి.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్కూల్లో జరిగిన అభినందన సభలో స్కూల్ డైరెక్టర్ లయన్ ఆదిత్య కృష్ణంరాజు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా కృష్ణంరాజు మాట్లాడుతూ తమ విద్యార్థులు చదువుతోపాటు ప్రతి ఈవెంట్లోను తమ సత్తా చాటుతున్నారన్నారు. బాలోత్సవంలో తమ విద్యార్థులు బహుమతులు సాధించడం గొప్ప విశేషమని తెలిపారు. విద్యార్థులు ఆల్రౌండ్ డెవలప్మెంట్ కోసం మరింతగా కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో బి.యుగసుధ, ఉపాధ్యాయులు కెవివి.సత్యనారాయణ, దుర్గమ్మ, కుమార్, పద్మావతి, మహాలక్ష్మి, రత్నం, శర్మ, వాణి, విక్టర్ బాబు, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న లయన్ కృష్ణంరాజు

బ్యాడ్మింటన్ క్రీడాకారిణుల ఎంపిక ప్రారంభం

ప్రజాశక్తి - తణుకు

విద్యార్థినులు క్రీడల్లో చురుకుగా పాల్గొనడం వల్ల శారీరక, మానసిక ప్రయోజనాలు చేకూరతాయని ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ యు.లక్ష్మీసుందరీబాయ్ అన్నారు. ఇంటర్ కాలేజీయెట్ బ్యాడ్మింటన్(ఉమెన్) టోర్నమెంట్ కమ్ యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్ ట్రైల్స్ శ్రీ చిట్టూరి సుబ్బారావు, సత్యఉషారాణి బ్యాడ్మింటన్ అకాడమీ ఆధ్వర్యంలో(2025-26) ఈనెల 16, 17 తేదీల్లో సెలక్షన్స్ ఎస్‌కెఎస్‌టి మహిళా కళాశాల యూజీ, పిజీ(అటానమస్)లో ప్రారంభమయ్యాయి. తొలుత ఇటీవల మరణించిన అంతర్జాతీయ క్రీడాకారుడు రెల్లి సంజీవరావుకు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా సుందరీబాయ్ మాట్లాడుతూ.. తమ కళాశాలలో ఈ సెలక్షన్స్‌కు అవకాశం కల్పించిన ఆదికవి నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ.ఎస్.ప్రసన్నశ్రీకి ధన్యవాదాలు తెలియజేశారు. సమావేశంలో ఎస్.సతీష్‌బాబు, ఎస్‌డి కాలేజ్ ఆఫ్ ప్రిన్సిపల్ వివిఎస్ సత్యనారాయణరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బిహెచ్.హిమబిందు, ఫిజికల్ డైరెక్టర్ ఎం.రత్నకుమారి పాల్గొన్నారు.

టిడిపి జిల్లా అధ్యక్షులుగా మంతెన రామరాజు



కాళ్ల : టిడిపి నరసాపురం పార్లమెంట్ అధ్యక్షులుగా మంతెన రామరాజు(కలవపూడి రాంబాబు) మరో దఫా నియమితులయ్యారు. 2019-2024 వరకు ఉండి మాజీ ఎంఎల్ఎగా పని చేశారు. ప్రస్తుతం టిడిపి అధ్యక్షులుగా పని చేస్తున్నారు. ఎపిఐసిసి ఛైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లు రామరాజును మరోసారి నియమించారు. అధికారికంగా ఉత్తర్వులు జారీ కావాల్సి ఉంది. ఈ నియామకం పట్ల పలువురు జిల్లా, నియోజకవర్గాల, వివిధ మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నిధుల దుర్వినియోగం అవాస్తవం

సస్పెన్షన్‌కు గురైన మల్లవరం సర్పంచి సంధి సుజాత ఆరోపణ



తీర్మాన కాపీలు చూపిస్తున్న సుజాత

ప్రజాశక్తి - నరసాపురం

నిధుల దుర్వినియోగం ఆరోపణపై నాలుగు నెలలు సస్పెండైన మండలంలోని మల్లవరం సర్పంచి సంధి సుజాత పలు ఆరోపణలు చేశారు. మంగళవారం గ్రామ కూడలిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తాను పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి దగ్గర నుండి సిబ్బంది జీతభత్యాలు, ఇతర ఖర్చులు పంచాయతీ బోర్డు ఆమోదం మేరకు పంచాయతీ కార్యదర్శి అనుమతితో ఖర్చు చేసామన్నారు. గత పాలకవర్గంలో జరిగిన అవినీతి, ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు నిలదీసినందుకు ప్రస్తుత పాలకవర్గంలోని కొంతమంది సభ్యులు తనపై కక్ష కట్టారన్నారు. లేనిపోని ఆరోపణలు చేసి మండల, డివిజన్ స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఫిర్యాదుపై సమగ్రమైన దర్యాప్తు జరపకుండా కొంతమంది మాటలు విని జిల్లా ఉన్నతాధికారులకు సరియైన నివేదిక ఇవ్వకపోవడం వల్ల సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు నిజమని అధికారులు భావిస్తే తీర్మానాల్లో సంతకం చేసిన పాలకవర్గ సభ్యులు, ప్రభుత్వం, పంచాయతీకి మధ్య వారధిగా ఉన్న కార్యదర్శి కూడా బాధ్యులు అవుతారన్నారు. తీర్మానంలో సంతకం పెట్టిన సభ్యులను, ప్రభుత్వ ఉద్యోగి అయిన పంచాయతీ కార్యదర్శులను వదిలిపెట్టి తనపై ఎలా చర్యలు తీసుకుంటారని ఆమె ప్రశ్నించారు. ఈ సందర్భంగా తీర్మానాల కాపీలను, నిధుల ఖర్చులను ఆమె విలేకరులకు అందజేశారు. కేవలం దళిత మహిళ ఈ పదవిలో ఉండకూడదనే ఉద్దేశంతో కొంతమంది చేసిన ఆరోపణలకు మండల డివిజన్ స్థాయి అధికారులు వత్తాసు పడతారని ఆమె అన్నారు. పంచాయతీలో రోజువారి జరిగే ఖర్చులు పంచాయతీ నిధుల నుండి వెంటనే విడుదల చేయడానికి కుదరదని, తన భర్త నరసింహారావు పెట్టుబడి పెట్టే వారన్నారు. పంచాయతీ తీర్మానం చేసిన అనంతరం ఆయనకు ఇవ్వవలసిన నిధులను జమ చేశామన్నారు. గత నాలుగు నెలలుగా టెండర్ పద్ధతిపై పంప్ ఆపరేటర్‌ను నియమించుకునేందుకు బోర్డు సభ్యులు అంగీకరించకపోవడంతో సుమారు రూ.1.70 లక్షలు సొంత నిధులు వెచ్చించి తాగునీరు, శానిటేషన్ తదితర అత్యవసర పనులు చేయించామన్నారు. తన సస్పెన్షన్‌కు నిరసనగా ఉదయం నుండి మధ్యాహ్నం వరకు గ్రామ కూడలిలో టెంట్ వేసుకుని నిరసన తెలిపారు. ఎప్పుడు ఏ విచారణ చేసినా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని, ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి తన పదవీకాలంలో పనిచేసిన కార్యదర్శులు, సంతకాలు చేసిన పంచాయతీ బోర్డు సభ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. సస్పెన్షన్ ను వెనక్కి తీసుకోవాలని కోరారు.

అనారోగ్యంతో సిపిఎం కార్యకర్త శామ్యూల్ మృతి



శ్యామ్యూల్(ఫైల్)

ప్రజాశక్తి - గణపవరం

మండలంలోని కేశవరం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ కార్యకర్త, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు పీతల శ్యామ్యూల్ అనారోగ్యంతో మంగళవారం తన స్వగ్రామమైన కేశవరంలో మృతిచెందారు. సిపిఎం మండల కార్యదర్శి పి.నరశింహమూర్తి, నాయకులు పి.గోవిందు, నరాలశెట్టి రామకృష్ణ శామ్యూల్ మృత దేహంపై ఎర్రజెండా కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నరశింహమూర్తి గోవిందు మాట్లాడుతూ శామ్యూల్ కేశవరంలో జరిగిన అనేక ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవారని, ఆయన మృతి సిపిఎం గ్రామ పార్టీకి తీరని లోటని అన్నారు. దొంగ సత్తియ్య, తోట ఏసు, జాలం రమేష్, అద్దంకి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలి : ఎంఇఒ

ఇరగవరం: పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులంతా ఉత్తీర్ణులయ్యేలా కార్యచరణ చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఎస్.శ్రీనివాస్ సూచించారు. పదవ తరగతి విద్యార్థుల కోసం పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల తీరును తూర్పు విప్పర్రు, ఏలేటిపాడు, ఉన్నత పాఠశాలలో పరిశీలించారు. పరీక్షలు పూర్తయ్యేంత వరకు చరవాణి, టివి చూడబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు రోజూ తరగతి గదులకు హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థి తరగతి గదులకు గైర్హాజరైతే తల్లిదండ్రులకు సమాచారమిచ్చి, కారణం తెలుసుకోవాలని సూచించారు.


ఆపదలోని వారికి అండగా మానవత

ఉండి: ఆపదలో ఆదుకోవటం నిజమైన మానవత్వం అనిపించుకుంటుందని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ గాదిరాజు రంగరాజు అన్నారు. మండలంలోని వెలివర్రులో మానవత ఉండి శాఖ ఆధ్వర్యాన పక్షవాతంతో బాధపడుతున్న పి.ప్రభుదాస్‌కు ధైర్యం చెప్పి నెలసరి నిత్యావసర సరుకులు, కొంత నగదు అందించారు. మండల కో ఛైర్మన్ దంగేటి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఎవరికి అవసరమో వారికి మానవత సహాయపడుతుందన్నారు. మండల కన్వీనర్ కొమ్మన నాగబాబు, మండల కోశాధికారి కెటిఎన్.సత్యనారాయణ, గాదిరాజు సూర్యకుమారి మాట్లాడారు. సభ్యులు గాదిరాజు వెంకటేశ్వరరాజు, పెన్మెత్స రంగప్రసాద రాజు, గాదిరాజు సుబ్రహ్మణ్యంరాజు పాల్గొన్నారు.

కాలువ గట్టుపై ఆక్రమణల తొలగింపు

తాడేపల్లిగూడెం: మండలంలోని నవాబుపాలెంలో కాలువగట్లపై ఆక్రమణలను ఇరిగేషన్ అధికారులు మంగళవారం తొలగించారు. కాలువ గట్టు ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికారుల సూచనల మేరకు ఈ ఆక్రమణల తొలగింపు చేపట్టినట్లు ఇరిగేషన్ ఎఇ సుధారాణి తెలిపారు. అక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆక్రమణ దారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒ మంగరాజు, కార్యదర్శి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

శాశ్వత అన్నదానానికి విరాళం



విరాళం అందజేస్తున్న దాతలు

కాళ్ల: కాళ్లకూరు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం యాత్రికుల సౌకర్యార్థం నిర్వహించనున్న శాశ్వత అన్నదానానికి ఆత్రేయపురం మండలం తాడిపూడి గ్రామానికి చెందిన కూసంపూడి సూర్యనారాయణరాజు రూ.లక్ష విరాళాన్ని ఆలయ ఇఒ ఎం.అరుణ్ కుమార్‌కి మంగళవారం అందజేశారు. వేగేశ్న ఉదయభాస్కరరాజు పేరున కూసంపూడి సూర్యనారాయణరాజు, గ్రామ పెద్దలు సమక్షంలో అందజేశారు. దేవస్థానం ఛైర్మన్ అడ్డాల శివరామరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు, దేవస్థానం అధికారులు దాతకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేసి సత్కరించారు.

సైబర్ నేరస్తుడు అరెస్టు

భీమవరం టౌన్: డిజిటల్ అరెస్టులకు పాల్పడుతున్న ముంబాయికి చెందిన ప్రీతమ్ ధర్మేంద్ర మౌర్య అనే కీలక వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద ఉన్న ధర్మేంద్ర మౌర్య బ్యాంకు అకౌంట్‌ల నుండి రూ.14,11,258 నగదును పోలీసులు ఫ్రీజ్ చేసినట్లు వన్‌టౌన్ సిఐ నాగరాజు తెలిపారు. మంగళవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. నాలుగు నెలల క్రితం భీమవరం గంధం అపార్ట్మెంట్‌లోని వృద్ధ దంపతులు గోపాలకృష్ణ, లక్ష్మి కుమారిలను డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించి వారి నుండి రూ.99 లక్షలు కాజేసాడు. ధర్మేంద్ర మౌర్య ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు ఈ కేసులో కీలక నిందితుడు ముంబాయికి చెందిన ధర్మేంద్ర మౌర్యని అరెస్టు చేశారు. అతని వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు, 45 సిమ్ కార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఇతని దగ్గర ఉన్న మూడు సెల్‌ఫోన్‌లలో రెండు ఫోన్లను సైబర్ క్రైమ్ చేయడానికే వాడుతున్నాడని పోలీసులు చెబుతున్నారు. కొంతమంది దగ్గర బ్యాంక్ అకౌంట్‌లను కమిషన్ పద్ధతిలో అద్దెకు తీసుకొని దొంగిలించిన సొమ్ములను ఆ ఖాతాలకు మళ్లిస్తున్నట్లుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. దోచుకున్న డబ్బులను మళ్లీ బెట్టింగ్ యాప్‌లకు మళ్లించి క్యాష్ చేసుకుంటాడంటున్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

చించినాడ పోరాట యోధురాలు సత్యనారాయణమ్మ మృతి

నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బలరాం,రాష్ట్ర నాయకులు సీతారాం



నివాళులర్పిస్తున్న నేతలు



నారాయణమ్మ (ఫైల్‌ఫొటో)

ప్రజాశక్తి - యలమంచిలి

సిపిఎం సీనియర్ నేత, మండలంలోని చించినాడ సమరశీల పోరాట యోధురాలు, మాజీ సర్పంచి పెచ్చెట్టి సత్యనారాయణమ్మ(92) వృద్ధాప్యంతో బాధపడుతూ మంగళవారం ఉదయం స్వగ్రామం చించినాడలో తుది శ్వాస విడిచారు. ఆమె భర్త పోరాటయోధుడు పెచ్చెట్టి కోట సత్యనారాయణ(బాబ్జి) గత కొంతకాలం కిందట మృతిచెందగా ఆమె ఇప్పటి వరకు దత్త కుమారుడు రాజశేఖర్ సంరక్షణలో ఉన్నారు. సత్యనారాయణమ్మ 1977-82 మధ్యకాలంలో చించినాడ గ్రామంలో వ్యవసాయ కార్మికులు, భూస్వాముల మధ్య జరిగిన సమరశీల పోరాటంలో భర్తతోపాటు చాలా ముఖ్యమైన పాత్ర పోషించి ఉక్కు మహిళగా పేరొందారు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర మహిళా నేతలు మల్లు స్వరాజ్యం, మోటూరు ఉదయం, అల్లూరు మన్మోహిని (అమ్మాజీ), అన్నే అనసూయమ్మ, తొట్టెంపూడి ప్రభావతి వంటి హేమా హేమీ నాయకులతో కలిసి మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘంలో సుదీర్ఘకాలం పనిచేయడంతో పాటు వారి డైరెక్షన్లో చించినాడ గ్రామంలోని కేతా చారుమతి, గంటాదీనమ్మ, బుడితి వజ్రమ్మ, బూసి శారమ్మ, గాంధారి, శేషమ్మ, యాండ్ర అన్నపూర్ణ, కేత తులసమ్మ, విప్పర్తి లక్ష్మి, తెన్నేటి లక్ష్మి, శెట్టిమి వజ్రమ్మ, గుమ్మాపు శశిరేఖ, జిల్లెల్ల ఆదిలక్ష్మి, చెల్లిబోయిన చంద్రావతి, మల్లుల భూలక్ష్మి, ఆకుమర్తి వెంకాయమ్మల నాయకత్వంతో కలిసి మరో 30 మంది మిలిటెంట్ కలిగిన మహిళలను సమీకరించి పోరాటం చేసిన మహిళల్లో సత్యనారాయణమ్మ ఒకరు. ఆ పోరాట కాలంలో ఆమె భర్త కోట సత్యనారాయణ(బాబ్జి)తో పాటు గ్రామంలోని ముఖ్య నాయకత్వం అనేక కేసుల్లో ఆరు నెలల పాటు అజ్ఞాతవాసం, రెండు నెలలపాటు కండీషన్ బెయిల్‌పై ఉన్నప్పుడు ఏడు నెలల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉన్న సమయంలో అప్పటికే గ్రామ ఉపసర్పంచిగా ఉన్న సత్యనారాయణమ్మ ఎటువంటి నిరుత్సాహానికి లోను కాకుండా రెట్టించిన పట్టుదలతో గ్రామంలోని భూస్వామ్య గుండాలపై ఎదురు తిరిగి పోరాటం చేయడంతో ఆమెపై కూడా అప్పట్లో 4 కేసులు నమోదయ్యాయి. ఆ కాలంలో కనీసం బస్ సౌకర్యం కూడా లేకపోవడంతో చించినాడ నుండి నరసాపురం కోర్టు వాయిదాలకు సుమారు 15 కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్లి వచ్చేవారని ఆమెతో పాటు పాల్గొన్న సహచరులు చెప్పారు. తదనంతకాలంలో 2013 నుండి 2018 వరకు సత్యనారాయణమ్మ గ్రామ సర్పంచిగా కూడా పనిచేశారు. 1977వ సంవత్సరంలో సిపిఎం సభ్యత్వం పొందిన ఆమె నాటి నుండి నేటి వరకు ఎంతో చైతన్య వంతంతో మెలుగుతూ తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండానే ఊపిరిగా జీవించారు. సత్యనారాయణమ్మ మృతి వార్త తెలియగానే సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, సిపిఎం రాష్ట్ర నేత మంతెన సీతారాం, మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్, చించినాడ పోరాట యోధుడు, మాజీ సర్పంచి, మాజీ సొసైటీ అధ్యక్షులు కేతా సూర్యారావు, సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, జిల్లా నాయకులు బాతిరెడ్డి జార్జి, ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణతో కలిసి సత్యనారాయణమ్మ భౌతికాయాన్ని సందర్శించి, ఎర్ర జెండాను కప్పి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచి రుద్రరాజు సత్యనారాయణ రాజు, రైతు నాయకులు రుద్రరాజు చిన్న వర్మ, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, ఐద్వా మండల అధ్యక్ష కార్యదర్శులు బాతి రెడ్డి సుగుణ, జిల్లెళ్ల ప్రశాంతి, స్థానిక నాయకులు దేవ సుధాకర్, సోమేశ్వరరావు, సరిపల్లి జయప్రభ, కలగపూడి మాజీ సర్పంచి పొత్తూరి జ్యోతి, పొత్తూరి నర్సింహారాజు, మల్లుల రామారావు, మల్లుల పుల్లారావు, చెల్లిబోయిన నరసింహమూర్తి, బొల్లా నరసింహమూర్తి, తెన్నేటి స్టాలిన్, ముమ్మిడివరపు ఆంజనేయులు, శెట్టిమి భాస్కరరావు, కేతా వాసు, ఆకుమర్తి ఏసురత్నం, పల్లేరు వెంకటస్వామి, తెన్నేటి శివాజీ, పద్మ రాజ్ ఉన్నారు

ప్రముఖుల సంతాపం..

చించినాడ సమరశీల పోరాట నాయకురాలు పెచ్చెట్టి సత్యనారాయణమ్మ మృతికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీనియర్ నేత అల్లూరి మన్మోహిని, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దడాల సుబ్బారావు, వి.వెంకటేశ్వరరావు, సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు జిల్లాల కార్యదర్శులు జెఎన్‌వి.గోపాలన్, ఎ.రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కౌరు పెద్దిరాజు, కేతా గోపాలన్ తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

శృంగవృక్షంలో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి - పాలకోడేరు

మండల పరిధిలోని శృంగవృక్షం గ్రామంలో వివిధ ప్రాంతాల్లో రూ.35 లక్షలతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణానికి మండల పరిషత్ అధ్యక్షులు భూపతిరాజు సత్యనారాయణ రాజు(చంటి రాజు), గ్రామ సర్పంచి జంగం సూరిబాబు, సొసైటీ ఛైర్మన్ కలిదిండి కృష్ణంరాజు(బుజ్జి) మంగళవారం శంకుస్థాపన చేశారు. మండల పరిషత్తు నిధుల నుంచి రూ.5 లక్షలు, పంచాయతీ నిధుల నుంచి మరో రూ.30 లక్షలతో రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వారు తెలిపారు. శృంగవృక్షం గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఈ రోడ్ల నిర్మాణం ద్వారా గ్రామస్తులకు కొన్ని ఇబ్బందులు పరిష్కారం కానున్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామాభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజు అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు, అధికారులు పాల్గొన్నారు.

రీసర్వేలో అవకతవకలపై రైతుల ఆగ్రహం

భూ విస్తీర్ణం తగ్గిందని ఆరోపణ

ప్రజాశక్తి - కాళ్ల

కాళ్ల గ్రామంలో రీసర్వేలో అవకతవకల వల్ల తమ పొలాల విస్తీర్ణం తగ్గిందని, ఇది భూమి యాజమాన్య హక్కులను ప్రభావితం చేస్తోందని మండల కేంద్రమైన కాళ్ల గ్రామానికి చెందిన తోట కృష్ణారావు అన్నారు. కాళ్ల గ్రామంలో రీసర్వేలో అవకతవకలపై మంగళవారం సర్వేయర్‌లు భూమి పరిస్థితిని క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. రీసర్వే వల్ల భూ విస్తీర్ణం తగ్గిన విషయాలను రైతులు సర్వేయర్‌లకు వివరించారు. ఈ సందర్భంగా కాళ్ల గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ విలేకరులతో మాట్లాడారు. తమ భూముల్లో విస్తీర్ణం తగ్గించడంపై ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో వారి ఆదేశాల మేరకు వచ్చిన సర్వే సిబ్బందికి తమ గోడును వివరించామన్నారు. వాస్తవంగా తమ భూమి క్షేత్రస్థాయిలో సక్రమంగానే ఉందన్నారు. తమ దగ్గర అన్ని రికార్డులు ఉన్నా గాని తమ భూమిలో కొంతభాగం తగ్గించి చూపిస్తున్నారని, ఇది ముమ్మాటికీ అధికారుల తప్పిదమేనన్నారు. గత 30 ఏళ్లుగా తగ్గని భూమి ఇప్పుడు ఎలా తగ్గిందని ప్రశ్నించారు. తాము ప్రయివేటు సర్వే చేయించుకుంటే తమ భూమి ఖచ్చితంగానే ఉందని, అయితే లోపం ఎక్కడుందో తెలపాలన్నారు. గ్రామానికి చెందిన అధికారులు అనర్హులను రికార్డుల్లో చేర్చి, అర్హులను రోడ్డున పడేస్తున్నారన్నారు. రీసర్వే చేస్తున్నప్పుడు ప్రారంభంలో అందరి భూమి సరిపోయిందని చెప్పిన అధికారులు సర్వే పూర్తయ్యే సమయానికి భూమి తగ్గిందని, ఇది అందరికీ వర్తిస్తుందని చెప్పటం దారుణమన్నారు. ఏ సర్వే నెంబర్లో విస్తీర్ణం తగ్గితే ఆ సర్వే నెంబర్‌కు మాత్రమే ఇది వర్తింపజేయాలని, మిగతా వారికి ఎలా వర్తింపచేస్తారని ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రభుత్వం రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేయాలనే ఉద్దేశంతో రీసర్వే ప్రక్రియ చేపడితే సమస్యలు మరింత పెరగడం ఏమిటన్నారు. గ్రామంలో అనేకమంది అనర్హులు భూమిలో ఉంటే ఒక్కరిని కూడా బయటకు తీసుకురాని ఈసర్వే ఒక సర్వేనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు ఉన్నతాధికారులకు తమ సమస్యలను విన్నవించుకున్నామని, వారి ఆదేశాల మేరకు విచారణకు వచ్చిన అధికారులు సైతం తూతుమంత్రంగా వచ్చి తమను మభ్యపెట్టేందుకు చూస్తున్నారే తప్ప సమస్య పరిష్కారానికి కృషి చేయడం లేదన్నారు. గతంలో ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నట్లుగా తమ భూమి తమకు ఉండే విధంగా చేయాలని, లేనిపక్షంలో న్యాయ పోరాటానికి సిద్ధపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

డిజిటల్ రిజిస్ట్రేషన్‌పై అవగాహన




వీరవాసరంలో అవగాహన కల్పిస్తున్న సబ్‌రిజిస్ట్రార్

ప్రజాశక్తి - వీరవాసరం

మధ్యవర్తి ప్రమేయం లేకుండా ప్రతి ఒక్కరూ తమ ఆస్తులు, పెళ్లిల్ల తదితర రిజిస్ట్రేషన్‌లను ఎవరికి వారే ఆన్‌లైన్‌లో స్వతహాగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునని వీరవాసరం సబ్‌రిజిస్ట్రార్ ఎంవిటి.ప్రసాద్ తెలిపారు. రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్ డిపార్టమెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్వర్యాన మంగళవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డిజిటల్ రిజిస్ట్రేషన్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగే లావాదేవీలపై ఏవిధంగా ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చో వివరించారు. సంబంధిత వెబ్‌సైట్‌లోకి వెళ్లి తమ వివరాలు ఎవరికి వారే నమోదు చేసుకోవచ్చునన్నారు. అలాగే వారసత్వ వ్యవసాయ భూముల పంపకాలకు స్టాంపు డ్యూటి ఎంత విలువ ఆస్తికి ఎంత మేరకు చెల్లించాలో వివరించారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ కృష్ణాజీ, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

ఆచంట : మధ్యవర్తుల ప్రమేయం లేకుండా స్వయంగా దస్తావేజులను రిజిస్ట్రేషన్ శాఖ పోర్టల్‌లో ఉంచిన టెంప్లేట్ అనుసరించి తయారు చేసుకొనుటకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆచంట సబ్ రిజిస్ట్రార్ జి.శ్రీధర్ అన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియపై మంగళవారం స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా స్వయంగా దస్తావేజులను తయారు చేసుకోవచ్చన్నారు. స్లాట్ బుకింగ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, దస్తవేజు వాపస్, సిటిజన్ చార్టర్ను అనుసరించి సేవలను ఆయన వివరించారు. రాత మూలక ఏర్పాటు చేయకుండా కాలం చేయుట ద్వారా సహక్రమించిన వ్యవసాయ భూముల పార్టిషన్, దస్తావేదులను నియమిత స్టాంప్ డ్యూటీ నిర్దిష్టపరిచి కక్షిదారులకు మేలు చేయు విషయాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు అందుబాటులో హెల్ప్ డెస్క్, కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆలయ నిర్మాణానికి నిధులు



డిప్యూటీ స్పీకర్‌ను సత్కరిస్తున్న అప్పారావు, బాలాజీ రాజు, జోగి రాజు

ప్రజాశక్తి - పాలకోడేరు

విస్సాకోడేరు శివాలయం పునర్నిర్మాణానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ నుంచి రూ.కోటి మంజూరయ్యాయి. డిప్యూటీ స్పీకర్, ఉండి ఎంఎల్ఎ కనుమూరు రఘురామకృష్ణరాజు ఆదేశాలతో ఈ నిధులు మంజూరు కావడం జరిగింది. దీనికి పాలకోడేరు సొసైటీ ఛైర్మన్ కొత్తపల్లి నాగరాజు, విస్సాకోడేరు సొసైటీ ఛైర్మన్ బాలాజీ వర్మ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి నడిపూడి అప్పారావు చొరవతో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నిధులు మంజూరుకు సహకారం అందించారు. దీనిలో భాగంగా డిప్యూటీ స్పీకర్ కార్యాలయంలో మంగళవారం రఘురామకృష్ణరాజుకు అప్పారావు, బాలాజీ వర్మ, కలిదిండి జోగి రాజు కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విస్సాకోడేరు గ్రామాభివృద్ధికి డిప్యూటీ స్పీకర్ అందిస్తున్న కృషి జీవితంలో మరిచిపోలేనిదన్నారు. ఆయనకు రుణపడి ఉంటామన్నారు. విస్సాకోడేరు గ్రామ పెద్దల సహకారంతో రూ.50 లక్షలు గుడి నిర్మాణానికి ఇప్పటికే డిపాజిట్ చేయడం జరిగింది. సుమారు రూ.5 కోట్ల దాతల సహకారంతో గుడి పునర్నిర్మాణం చేసేందుకు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు ప్రణాళిక రూపొందించారు.

సృజనాత్మకతకు సైన్స్ ఫెయిర్లు దోహదం : ఎంఇఒ

పెనుమంట్ర : ప్రభుత్వ హై స్కూల్స్‌లో చదివే విద్యార్థులలో సహజమైన సృజన వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్స్ ఉపయోగపడతాయని ఎంఇఒ-1 యండమూరి లక్ష్మీ నారాయణ అన్నారు. మంగళవారం మండలంలోని మార్టేరు ఎస్‌విజి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగిన సైన్స్ విజ్ఞాన పరికరాల ప్రదర్శన కార్యక్రమంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్లు విద్యార్థుల్లో గల సృజనాత్మకతను వెలికి తీసి, వారిలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు, గైడ్ టీచర్ల ఆధ్వర్యాన రూపొందించిన వివిధ ఎగ్జిబిట్లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. చక్కటి మోడల్స్ ప్రదర్శించిన విద్యార్థులను స్కూల్ హెచ్ఎం కె.మధుసూదన్ రావు అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా ఆలమూరు హై స్కూల్ హెచ్ఎం రామ లక్ష్మణ్, మార్టేరు బిడి జెడ్‌పి హైస్కూల్ హెచ్ఎం ఎఎల్.నగేష్, ఉపాధ్యాయులు పి.వైఎన్.తాయారు, వై.రవీంద్ర, పరమేశ్వరరావు వ్యవహరించారు. ఈ ప్రదర్శనలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలకు విరాళాలు అందించాలి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

భీమవరం : ప్రజా ఉద్యమాలకు ప్రతి ఒక్కరూ విరివిగా విరాళాలు అందించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. ప్రజల నుంచి వసూలు చేసిన ప్రతి రూపాయి ప్రజా ఉద్యమాల కోసం ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. భీమవరంలో సిఐటియు అఖిలభారత మహాసభల జయప్రదం కోరుతూ ఇంటింటికి నిధి సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగులు, కార్మికులు, కర్షకులు సమస్యలను పక్కన పెట్టి కార్పొరేట్ల సేవలో మునిగి తేలుతున్నాయన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటుకు అప్పగించడం, పెట్టుబడుల ఆహ్వానం పేరుతో భూసేకరణ చేసి చిన్న సన్నకారు రైతులను భూములు నుంచి వెళ్లగొట్టడం, పేద ప్రజలు ఉన్న నివాసాలను కూలగొట్టడం, ధరల మీద ధరలు వేసి ముక్కిపిండి వసూలు చేయడం వంటి విధానాలను అవలంబిస్తున్నారన్నారు. ఈ విధానాలను ప్రజా పోరాటాల ద్వారానే ఎదుర్కోవాలన్నారు. ఉద్యమాల కోసం నిధి సేకరణ ప్రతి పల్లెల్లో, పట్టణంలో జరుగుతుందని, ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు, కోశాధికారి పివి.ప్రతాప్, ఎం.ఆంజనేయులు, డేగల నాగేశ్వరరావు, త్రిమూర్తులు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు, కృష్ణ పాల్గొన్నారు.

దొంగ పట్టాలతో మోసం!

టిడిపి నేతల ఆరోపణ

ఆచంట: గత వైసిపి ప్రభుత్వంలో కొడమంచిలి సర్పంచి సుంకర సీతారాం దొంగ పట్టాలతో పేదలను వంచించి డబ్బులు దండుకున్నారని టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు చిలుకూరి వీర వెంకట సత్యనారాయణమూర్తి ఆరోపించారు. మంగళవారం డిప్యూటీ తహశీల్దార్ సోమేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల్లో స్థలాలు మంజూరు కాకుండా పేద ప్రజలను మభ్యపెట్టి ఫేక్ పట్టాలను సృష్టించి ఇచ్చారన్నారు. ఎక్కడా ఎంఎల్ఎ ఫొటోతో పట్టాల మీద ఉండదు కానీ, కొడమంచుల్లో మాత్రం మాజీ ఎంఎల్ఎను మెప్పించడానికి సర్పంచి ఆయన బొమ్మతో 50 వరకు డూప్లికేట్ పట్టాలు తయారు చేసి లబ్ధిదారుల నుండి 30 నుండి 50 వేల వరకు దోచుకున్నారని మండిపడ్డారు. సర్పంచి హయాంలో అవినీతి పెచ్చరిల్లిందని, దానిపై స్థానిక ప్రజల ఫిర్యాదు మేరకు ప్రస్తుత శాసన సభ్యులు విచారణకు ఆదేశిస్తే అక్రమ ఎంక్వైరీలు అంటూ సానుభూతి నాటకాలు ఆడుతున్నారన్నారు. టిడిపి నాయకులు బాలం వెంకటరమణ, మన్నే తేజ ఉన్నారు.

పబ్లిక్‌నోటీస్

వీరవాసరం మండలం, మడుగు పోలవరం గ్రామ పరిధిలో ఉన్న రూ.సెం.నెం.120-5 అలాగే డోర్‌నెం.1-176 లో 115 చదరపు గజాలు ఇందులో ఆర్.సి.సి.డాబాయిల్లు ఆస్తి పూర్తిగా వర్దనపు తిరుపతయ్య గారి స్వంత ఆస్తి ఈ ఆస్తి ఆయన సహోదరుడు వర్దనపు కుటుంబ రావు గారు చేసిన కుటుంబ వ్యవహార దస్తావేజు (ఫ్యామిలీ సెటిల్‌మెంట్) ద్వారా తిరుపతయ్య గారికి పూర్తిగా సంక్రమించిబడినది. యీ దస్తావేజు డాక్యుమెంట్ **4624/2023** తేది.**23.11.2023** వీరవారం జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌కార్యాయములో నమోదు చేయబడింది.

పైకుటుంబ వ్యవహార దస్తావేజు ప్రకారం ఇతర సహోదరులు ఎవరికి ఈ ఆస్తిలో హక్కు వాటా క్లెయిమ్,ఆసక్తి లేవు.

ఎవరైనా యీ ఆస్తికి సంబంధించి అభ్యంతరం లేదాహక్కుఉందని భావిస్తే ఈనోటీసు వచ్చి నప్పటి నుండి7 రోజుల్లో సంతకదారుని సంప్రదించాలి. తరువాతవచ్చే ఎటువంటి అభ్యంతరాలు పరిగణించబడవు.

భీమవరం
ది.16.12.2025
ఎన్.సుధీర్, అడ్వకేట్
భీమవరం

In the Court of the Senior Civil Judge at Amalapuram
O.S. 98/2015

Between:
1. V.V.Subrahmanya Sarma (died) Lr's
2. T.Bala Tripura Sundari & Others ***...Plaintiffs***

AND

Indraganti Indira @ Dasaraju & Others ***...Defendants***

D-10: విస్సాప్రగడ విశాలాక్షి, W/o. late లవకుమార్, రిటైర్డ్ ఆర్ అండ్ బి ఎంప్లాయి, డో.నెం. 65-4-17, ఎపిహెచ్‌బి కాలనీ, భీమవరం రోడ్, పాలకొల్లు, ప.గో.జిల్లా.

D-11: విస్సాప్రగడ శ్రీచరణ్, S/o. late లవకుమార్, రిటైర్డ్ ఆర్ అండ్ బి ఎంప్లాయి, డో.నెం. 65-4-17, ఎపిహెచ్‌బి కాలనీ, భీమవరం రోడ్, పాలకొల్లు, ప.గో.జిల్లా.

పై దావా గ్రంథంలో 10,11ప్రతివాదులయిన మీకు కోర్టుద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపిన మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పివేయుచున్నారు.కావున **ది. 30-12-2025వ తేదీన** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై మీ అభ్యంతరములను తెలియచేయవలెను. లేని యెడల మీపరోక్షంలో తీర్మానం జరుగునని తెలియచేయడమైనది.

(By Order of the Hon'ble Court)
K.L.R.PRAKASH
Advocate, Notary
Amalapuram 16-12-2025
Rajahmundry Cell: 8639631123

TADEPALLIGUDEM MUNICIPALITY
E-PROCUREMENT TENDER NOTICE

Roc.No.2422/E1/2023-24 **Dated : 15.12.2025**

Sl. No.	Name of the work	Name of the Grant	Estimate Value (Rs in Lakhs)	Bid Downloading Start Date	Last Date for Receipt of Bids
1.	Dog feeding Zone, 200 Chain Machine -07	General 1 Funds	28.66	17/12/2025	31/12/2025

Full details can be had from the Municipal Engineering Department during working hours or visit web site **https: //tender.ape.procurement.gov.in.**

Sd/- **Commissioner,** Tadepalligudem Municipality.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, SRIKAKULAM
E.A. 337/2025 in E.P. 266/2025

Between:
Sadunupalli Appanna ......DHR/Plaintiff
And:
Vaddi Mahesh ......JDR/Defendant

NOTICE

To,
JDR/Defendant: Vaddi Mahesh, S/o Srinivasa Rao, Cultivation and Real Estate Business, Residing at Door No.3-96, Sivalayam Street, Tirupathipuram Village, Attili Mandalam, West Godavari District - 534 134.

It is to inform that the above matter i.e., E.A.No.337/2025 in E .P. No. 266/2025 in O.S. No. 74/2017 on file of the Honourable Court of the Principal District Judge, Srikakulam posted on **29-12-2025** for your Appearance and you have to Appear on afore said date before the Honourable Court of the Principal District Judge, Srikakulam at **about 10.30 A.M.** in person or through your Counsel, otherwise the above matter will be decided against you. Hence this Notice.

PALLI RAMA RAO, B.A., B.L.
GANGU BHASKARA RAO, M.A., L.L.B.
ADVOCATES, SRIKAKULAM,
MOBILE NO: 9553222221, 8309730782.

IN THE COURT OF 2nd ADDITIONAL JUNIOR CIVIL JUDGE, ELURU (2nd AJFCM)
O.S.No.274/2025

Between:
Union Bank of India, Bazar Branch, Eluru rep by its Senior Manager ...Plaintiff
Vs
Kona Dhana Venkata Satyanarayana ...Defendant

నోటీసు

పై నంబరు దావాలో వాదియైన బ్యాంకు వారు మీలో ప్రతివాదియైన - కోనా ధన వెంకట సత్యనారాయణ, S/o.లేటు రాజు, Door No.20F-5-10/1, జనపరెడ్డి సింహాచలం రోడ్డు, గౌరి టెంపుల్ వద్ద, కొత్తపేట, ఏలూరు వాస్తవ్యులు సదరు బ్యాంకు వారి వద్ద చేసిన బాకీ సొమ్ము రాబట్టుకొనుటకై పై నంబరు దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో కోర్టు వారు మీకు ఎన్నిపర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున కోర్టు వారు ఈ దావాలో సమన్లను మీకు పేపరు పబ్లికేషన్ ద్వారా అమలు జరుపమని ఆర్డరు వేసియున్నారు. కావున మీరు ది.30-12-2026వ తేదీన ఉదయం గం.10.30 ని॥లకు పైన తెలిపిన కోర్టుకు హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల ఈ దావా మీ పరోక్షమందు విచారింపబడును.

కర్లపాలెపు కళ్యాణి
అడ్వకేటు, ఏలూరు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి, ఏలూరు, ప.గో.జిల్లా.
Trup. No.39/25

Between:
మండల సౌజన్య ...పిటీషనరు
మరియు
కేసనపల్లి శీతారాంబాబు మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్

పిటీషనర్ దాఖలు చేసిన పబ్లికేషన్

పై నెంబరు గల పిటిషన్‌లో 6వ ప్రతివాది అయిన శిఖా నాగరాజు, తండ్రి లక్ష్మణరావు, కొత్తగూడెం, దూబచర్ల, నల్లజర్ల మండలం మరియు 7వ ప్రతివాది అయిన గల్లి రాజు, తండ్రి సూర్యారావు, లక్కవరం, జంగారెడ్డిగూడెం మండలం అను వారు ది.6-1-2026వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పైకోర్టులో స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవచ్చును. లేనియెడల తమ పరోక్షమున పైనంబరు గల పిటిషన్ విచారణ చేయుదురు అని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

ఆవుల జగన్మోహన్‌రావు,
అడ్వకేట్,
ఏలూరు శ్రీరామ్ నివాస్, అశోక్‌నగర్,
తేది.15-12-25 ఏలూరు, ఏలూరు జిల్లా.

వేలం ప్రకటన
మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.19/2022 in O.S.No.37/2016

బిట్వీన్ :
తిరుమాని ఏడుకొండలు ...డి.హెచ్.ఆర్/వాది
అండ్
గుత్తుల ఏడుకొండల విశ్వేశ్వరరావు ...జె.డి.ఆర్/ప్రతివాది

పై నెంబరు ఇపిలో డిహెచ్ఆర్ కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జెడిఆర్ తాలూకు ఇపి షెడ్యూలులోని ఐటమ్.నెం.1 మరియు 2 ఆస్థులను వేలం వేయు నిమిత్తం పైకోర్టు వారిచే ది.02-01-2026వ సం.రం తేదీన ఉదయం 10.30 గం.లకు వేలం వేయబడును. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొని ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని పాడుకొన వలసినదిగా యావన్మందికి తెలియపర్చడమైనది.

SCHEDULE

West Godavari District, Mogaltur Sub-Registry, Mogaltur Mandal, Mogaltur Gram panchayat area Grama Kantham.

Item No.1: R.S.No.722/1A (Near Door No.1-123/1) 121 Sq.yds bounded by: **East:** Item No.1 of 'A' Schedule belongs to G.Seethaiah, **South :** Compound wall of Bokka Samudrudu, West : Item No.1 of 'A' Schedule belongs to G.Seethaiah, North: Site of Kadali Satyanarayana.
ఐటమ్ నెం.1 డిహెచ్ఆర్ విలువ రూ.5,00,000/-
అమీనా విలువ రూ.20,00,000/-

Item No.2: Zeroyiti dry Ac.0.09 cts out of Ac.0.19 cts in R.S.No.757/16, Zeroyiti dry Ac.0.10 cs, out of Ac.0.30 cts. in R.S.No. 757/17 Total Ac.0.19 cts, or 920 sq.yds of vacant site bearing Door No.19-103 with in the following boundaries:
East : House and site belongs to Kasani Kumar Nehru, **South:** Site belongs to Kothapalli Pothuraju, **West:** House and site belongs to pallikonda David Raju, **North :** Zilla Praja Parishad Road
With all easementary rights.

పైన హద్దుల మధ్య ఐటమ్ నెం.1లోని 121 చ.గ.లు మరియు ఐటమ్ నెం.2 లోని య.0.19 ట్లు లేక 920 చ.గ.లు ఖాళీ స్థలం డోర్‌నెం.19-103 స్థలమున్నూ, యీ స్థలముకు పూర్వము నుండి రివాజుగా అమలు జరుగుచున్న మామూలు దారి మార్గపు హక్కులు వగైరా యావత్తు యాజమెంటు హక్కులతో సహా పూర్తిగా వేలం వేయబడును.
ఐటమ్ నెం.2 డిహెచ్ఆర్ విలువ రూ.10,00,000/-
అమీనా విలువ రూ.50,00,000/-
వేలం తేది.02-01-2026
కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం

జిల్లెళ్ళ సైమన్ విజయ్ కుమార్
డిహెచ్ఆర్ తరపు న్యాయవాది
కోర్టు వాద్ది, నరసాపురం. సెల్: 9290442260